موضوع الخطيب: الخصائص الثلاثون لشهر رمضان2/1

الخظيب: فضيلة الشيخ ماجد بن سليمان الرسي حفظه الله

لغة الترجمة : التلغو

المترجم: شيخ عبدالله بن قاسم جامعي

رابط القناة : https://t.me/makkahkhutbalu

# ఖుత్బా అంశము

# రంజాన్ నెలకు గల ముప్పై ప్రత్యేకతలు 2/1

إنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُه

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسۡلِمُونَ﴿١٠٢﴾

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُم مِّن نَّفۡسٖ وَٰحِدَةٖ وَخَلَقَ مِنۡهَا زَوۡجَهَا وَبَثَّ مِنۡهُمَا رِجَالٗا كَثِيرٗا وَنِسَآءٗۚ وَٱتَّقُواْ ٱللَّهَ ٱلَّذِي تَسَآءَلُونَ بِهِۦ وَٱلۡأَرۡحَامَۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيۡكُمۡ رَقِيبٗا﴿١﴾

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَقُولُواْ قَوۡلٗا سَدِيدٗا﴿٧٠﴾ يُصۡلِحۡ لَكُمۡ أَعۡمَٰلَكُمۡ وَيَغۡفِرۡ لَكُمۡ ذُنُوبَكُمۡۗ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدۡ فَازَ فَوۡزًا عَظِيمًا﴿٧١﴾

## మొదటి ఖుత్బా :-

### స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్దతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారిపద్దతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో

క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాం లో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

- ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవ భీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మన ముందు తరాల వారి కొరకు మరియు మన తర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

[وَلَقَدۡ وَصَّيۡنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ مِن قَبۡلِكُمۡ وَإِيَّاكُمۡ أَنِ ٱتَّقُواْ ٱللَّهَۚ] (వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) కనుక అల్లాతో భయపడండి ఆయనకు విధేయత చూపండి ఆవిధేయత నుండి దూరంగాఉండండి మరియు తెలుసుకోండి అల్లాహ్ తాను కోరిందే తాను ఎంచుకుందే సృష్టిస్తాడు ఆయన సర్వ శక్తి మంతుడు మరియు మహా జ్ఞాని అదేవిధంగా ఆయన సృష్టిలో కొన్నిటికి కొన్నిటి పై ప్రాధాన్యతను ప్రసాదించాడు దైవదూతలలో కొందరికి కొందరిపై, దైవ ప్రవక్తలలో కొందరికి కొందరిపై, గ్రంధాలలో కొన్నింటికి కొన్నిపై , ప్రదేశాలలో కొన్నింటికి కొన్నిపై, సమయాలలో కొన్నింటికి కొన్నిటిపై ప్రధాన్యతను ప్రసాదించాడు అదేవిధంగా నెలల్లో కూడా రంజాన్ నెలకు ప్రాధాన్యతను ప్రసాదించాడు ఇలా తన దాసుల కొరకు అనేక రకాల శుభాలు మేళ్ళతో నిండిన అవకాశాలను ప్రసాదించాడు ఇది దైవ దాసులపై అల్లాహ్ యొక్క కారుణ్యం . కనుక వీటిలో సత్కార్యాలపై ఎన్నో రేట్ల పుణ్యఫలం మరియు పాప క్షమాపణ మరియు స్వర్గంలో ఉన్నతమైనటువంటి స్థానాలు పొందే అవకాశం లభిస్తుంది.

- ఓ అల్లాహ్ దాసులారా! నిశ్చయంగా రంజాన్ మసానికి ముప్పై ప్రత్యే కతలు ఉన్నాయి 1. ఇది ఇస్లాం యొక్క మూలస్తంభాలలో నాల్గవది. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్(రజి) తెలియచేస్తున్నారు నేను ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ తెలియ చేస్తుండగా విన్నాను “ఇస్లాం ఐదు మూలస్తంభాల పై ఆధారపడిఉంది: నిజ ఆరాధ్యనీయుడు అల్లాహ్ తప్ప మరెవ్వడూ లేడు మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) అల్లాహ్ యొక్క ప్రవక్తఅని సాక్ష్యమిచ్చుట, నమాజు స్థాపించుట. జకాత్(విధిదానం) చెల్లించుట, హజ్ చేయుట, రమజాన్ఉపవాసాలు పాటించుట. (బుఖారి 8, ముస్లిం 16)

2. రోజా యొక్క ప్రత్యేకత ఏమిటంటే ఇది మనకంటే ముందుతరాల వారికి కూడా ప్రసాదించబడింది ఇది రోజా యొక్క గొప్పదనం అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

[ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ كُتِبَ عَلَيۡكُمُ ٱلصِّيَامُ كَمَا كُتِبَ عَلَى ٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُونَ] (ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది, ఏ విదంగానైతే మీ పూర్వీకులకు విధిగా నిర్ణయించబ ఉండెనో బహుశా మీరు దైవభీతిపరులై ఉంటారని!)

3. రోజాయొక్క మరొక ప్రత్యేకత ఏమనగా అల్లాహ్ దీనిని తనకొరకు అని ప్రకటించాడు మరియు ఈరోజా అల్లాహ్ యొక్క ఏకత్వాన్ని ఆయన గొప్పతనాన్ని చాటి చెపుతుంది అబూహురైరా(రజి)గారు ఉల్లేఖిస్తున్నారు ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ ఇలా తెలియచేశారు అల్లాహ్ ఇలాఅన్నాడు ఆదమ్ సంతానం యొక్క ఆచరణఅంతా తనకోసం రోజా తప్ప , రోజా నాది మరియు నేనే దాని ప్రతి ఫలాన్ని ప్రసాదిస్తాను .

ఓ అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తఆలా ఆరాధనలలో కెల్లా ఉపవాసాన్ని తనది అని చెప్పడం ద్వారా అల్లాహ్ కు ఇది ఎంత ప్రియమైనదో మరియు దానియొక్క గొప్పదనం ఏమిటో మనకు అర్ధమవుతుంది దీనియొక్క ఉద్దేశం ఏమిటంటే దాసునిలో చిత్తశుద్ధి తీసుకురావడం ఈ రోజా

దాసునికి మరియు దైవానికి మద్య ఉండే ఒక రహస్యం అది కేవలం అల్లాహ్ కు మాత్రమే తెలుస్తుంది ఒక ఉపవాసి రోజా స్తితిలో తాను ఏకాంతంలో ఉన్నప్పుడు అల్లాహ్ నిషేదించిన వాటిని వినియోగించ వచ్చు కానీ అతను వాటినుండి దూరంగా ఉంటాడు కారణం తనని పుట్టించిన వాడు తననిచూస్తున్నాడు అనే భయం కనుక అల్లాహ్ శిక్షలకు భయపడి నిషేదితాలకు దూరంగా దాసుడు అల్లాహ్ తో పుణ్య ఫలాన్ని ఆశిస్తాడు అందుకే అల్లాహ్ రోజా ఉపవాసాన్ని తన కొరకు అని ప్రత్యేకించు కున్నాడు.

4. మరొక ప్రత్యేకత ఏమిటంటే అల్లాహ్ తఆలా (**ఉపవాస ప్రతిఫలాన్ని స్వయంగా నేను ఇస్తాను అంటున్నాడు) మరియు ఇతర ఆచరణల పుణ్యఫలాన్ని నిర్ణయించినట్లుగా ఉపవాస పుణ్యాన్ని నిర్ణయించలేదు ఉదాహరణకి అల్లాహ్ రోజా ప్రతిఫలాన్ని పది రెట్లు ఎక్కువ ఇస్తాను అని తెలియచేయలేదు ఇస్తాను అన్నాడు అదిఎంత అనేది ఆయన అభిఇష్టం ఆయన కోరినంత తనకారుణ్యంతో దాసులకు ప్రసాదిస్తాడు మరియు ఇచ్చే ప్రతిఫలం కూడా ఆయన ఘనతను బట్టే ఉంటుంది.**

**5. మరొక ప్రత్యేకత ఏమిటంటే ఇందులో సహనానికి సంభందించిన మూడురకాలు మనకు కనిపిస్తాయి 1,అల్లాహ్ కు విధేయత చూపడంలో సహనం 2, అల్లాహ్ నిషేదించిన వాటికి దూరంగా ఉండటంలో సహనం 3, వీధి వ్రాతలో వచ్చేకష్టాల పై సహనం ఉదా: ఆకలి,దప్పిక శరీరం బలహీన పడిపోవడం. ఈవిధంగా దాసుడు ఉపవాసం ద్వారా సహనం వహించే వారి జాబితాలో చేరుతాడు అల్లాహ్ వారి గురించి దివ్య ఖురాన్ లో ఇలా తెలియచేశాడు.**

**[إِنَّمَا يُوَفَّى ٱلصَّٰبِرُونَ أَجْرَهُم بِغَيْرِ حِسَابٍ] (నిశ్చయంగా సహనం వహించే వారికి లెక్క లేనంత ప్రతిఫలం ఇవ్వబడుతుంది)**

**6. మరొక ప్రత్యేకత ఏమిటంటే అల్లాహ్ఉపవాసుల కొరకు స్వర్గప్రవేశానికి ఒకప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేసిఉంచాడు అందులో నుండి కేవలం వారుమాత్రమే ప్రవేశిస్తారు సహల్ బిన్**

**సాద్(రజి) ఉల్లేఖనం ప్రకారం** ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ ఇలాతెలియచేశారు (స్వర్గంలో ఒకద్వారం ఉంది దానిపేరు "రయాన్" ప్రళయదినం రోజు అందులోనుండి కేవలం ఉపవాసులు మాత్రమే ప్రవేశిస్తారు వారుతప్ప మరెవరూ అందులో నుండి ప్రవేశించలేరు. ఆరోజున ప్రకటించబడుతుంది ఉపవాసులు ఎక్కడ ? వారు అందరూ నిలబడతారు మరియు వారుతప్ప మరెవరూ ప్రవేశించ లేరు ఆ తరువాత ఆ ద్వారం మూసివేయ బడుతుంది.)(బుఖారి -1896, ముస్లిం- 1152)

**7. మరొక ప్రత్యేకత ఏమిటంటే ఉపవాసం నరకం నుండి రక్షణకు ఢాలు వంటిది ఉస్మాస్ బిన్ అబిల్ ఆస్(రజి) ఉల్లేఖనం ప్రకారం వారు ఇలా అన్నారు నేను** ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు తెలియచేస్తుండగా విన్నాను "ఉపవాసం నరక రక్షణ కొరకు ఢాలు వంటిది' ఎలా అయితే మీరు యుద్ధ మైదానం లో ఢాలు ద్వారా రక్షణ పొందుతారో . (ముస్నద్ అహ్మద్ 4/22)

**8. రంజాన్ మాసం యొక్క మరోప్రత్యేకత ఏమిటంటే ఏ వ్యక్తి అయితే విశ్వాసం తో పాటు పుణ్యసంకల్పంతో రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటాడో అతని గతించిన పాపాలు క్షమించబడతాయి హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివసల్లమ్ **ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే రంజాన్ మాసంలో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో ఉపవాసాలు పాటిస్తారో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి. (బుఖారీ-57 ముస్లిం -760)**

**అదేవిధంగా హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవ దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లమ్ వేధిక (మింబర్)పై ఎక్కేసమయంలో ఆమీన్,ఆమీన్,ఆమీన్ అని పలికారు తరువాత సహాబాలు ఇలా ప్రశ్నించారు ఓ మహా ప్రవక్త మీరు వేధిక (మింబర్)పై ఎక్కే సమయంలో ఆమీన్,ఆమీన్,ఆమీన్ అని ఏనుకు పలికారు అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్

ఇలా అన్నారు నా వద్దకు జీబ్రయిల్ దూత  వచ్చాడు ఇలా అన్నాడు  ఏ వ్యక్తి అయితే రంజాన్ మాసాన్ని పొంది కూడా పాపాల ప్రక్షాళన  చేయించుకో లేక పోయిన వాడు నరకం లోకి పోతాడు అన్నాడు దానికి నేను ఆమీన్ అన్నాను (అహ్మద్)

మరో హదీస్ లో ఇలా ఉంది **హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవ దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లమ్ ఇలాతెలియచేశారు ఐదు పూటల నమాజ్ , జుమా నుండి జుమా వరకు మరియు రంజాన్ నుండి రంజాన్ వరకు మద్య పాపాలు క్షమించ బడతాయి ఘోరమైన పాపం తప్ప (ముస్లిం- 233 )

**9. రంజాస్ మాసం ఉపవాసాల యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే ఇవి దాసులపై సులభతరం చేయబడ్డాయి మనం గ్రహించినట్లయితే మనతోటివారు అందరూ ఉపవాసం ఉన్నారు అనే ఆలోచన మనలో ఒక ఉత్తేజాన్ని నింపుతుంది మరియు ఇది ఆరాధన కొరకు ఎంతో సహాయ పడుతుంది**

10. మరొక ప్రత్యేకత ఏమిటంటే అల్లాహ్ తఆల ఉపవాస స్థితి లో చేయబడిన దుఆ ను తప్పక స్వీకరిస్తాడు.  ఆధారం : ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ ఇలా అన్నారు ముగ్గురి వ్యక్తుల దుఆ తప్పక స్వీకరించ బడుతుంది 1. తండ్రి దుఆ 2. ఉపవాసి దుఆ 3. ప్రయాణికుడి దుఆ (బైహఖీ 3/345)

మరో చోట ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ ఇలా తెలియ చేశారు ముగ్గురి వ్యక్తుల దుఆ రద్దు చేయబడదు 1. న్యాయ పాలకుడి దుఆ 2. ఉపవాసి దుఆ 3.దౌర్జన్యానికి గురైన వ్యక్తి దుఆ (అహ్మద్-9743)

అల్లాహ్ తో దుఆ ఏమనగా ఈ రంజాన్ ఉపవశాలను ఆయనకు నచ్చిన విధంగా ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక మరియు ఆయన ఆరాధనలో మనకు సహాయాన్ని చేకూర్చుగాక.

అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పాశ్చయాత్తాపం చెందే వారిని తప్పక మన్నిస్తాడు.

## రెండవ ఖుత్బా

**స్తోత్రం మరియు దరూద్ తరువాత**

**11.అల్లాహ్ దాసులారా! అల్లాహ్ తో భయపడండి మరియు తెలుసుకోండి రంజాన్ యొక్క ప్రత్యేకతలలో మరొకటి ఏమిటంటే ఏవ్యక్తి అయితే విశ్వాసంతో పాటు పుణ్య సంకల్పంతో రంజాన్ మాసంలో(ఖియామ్) నఫిల్ నమాజ్ చదువుతాడో అతని గతించిన పాపాలు క్షమించబడతాయి. హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లమ్ **ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే రమజాన్ మాసంలో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో (ఖియామ్) నఫిల్ నమాజ్ చదువుతాడో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి. (బుఖారీ-57 ముస్లిం -760)**

**12.** మరొక ప్రత్యేకత ఏమిటంటే రంజాన్ మాసంలో **(ఖియామ్) నఫిల్ చదివే వారి కొరకు గొప్ప పుణ్య ఫలం ఉంది. దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లమ్ **ఈ విధంగా తెలియ చేశారు ఏ వ్యక్తిఅయితే ఇమామ్ తో పాటు (ఖియామ్) నఫిల్ నమాజ్ లో నిలబడతారో అయిపోయేంత వరకు వారి కొరకు రాత్రి మొత్తం (ఖియామ్) నఫిల్ నమాజ్ చదివిన పుణ్యం లభిస్తుంది . (ముస్నద్ అహ్మద్ 5/159)**

**13.** మరొక ప్రత్యేకత ఏమిటంటే రంజాన్ మాసంలో సదఖా చేయటం ఉత్తమ మైన ఆచరణ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం **దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లమ్ వారు ధాన ధర్మాలు చేయడంలో ఎప్పుడూ ముందుండే వారు మరియు రంజాన్ మాసం లో అత్యంత ఎక్కువుగా ధాన ధర్మాలు చేసేవారు **(బుఖారీ-6 ముస్లిం -2308)**

14. మరొక ప్రత్యేకత ఏమిటంటే రంజాన్ మాసంలో ఉమ్రా యొక్క పుణ్య ఫలం మరింత పెంచడం జరుగుతుంది ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం **దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లమ్ వారు అన్సార్ స్త్రీ తో ఇలా అన్నారు రంజాన్ మాసాన్ని పొందగానే అందులో ఉమ్రా చేసుకొ ఎందుకంటే రంజాన్ మాసంలో ఒక ఉమ్రా ఒక హజ్ కు సమానం **(బుఖారీ-1782 ముస్లిం -1256)**

**15.** మరొక ప్రత్యేకత ఏమిటంటే రంజాన్ మాసంలో ప్రతిరోజు రాత్రి అల్లాహ్ తన దాసులలో కొందరిని నరకాగ్ని నుంచి రక్షిస్తాడు **హజ్రత్ అబూహురైరా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త** సల్లల్లాహు అలైహివ సల్లమ్ **ఈ విధంగా ప్రవచించారు:** ఎప్పుడైతే రంజాన్ మాసం మొదటి రాత్రి ప్రారంభమవుతుందో షైతానులు బంధించబడతాయి స్వర్గ ద్వారాలు తెరవబడి ఉంటాయి అందులో ఏఒక్కటి కూడా మూసిఉండదు మరియు నరక ద్వారాలు మూసివేయ బడతాయి అందులో ఏ ఒక్కటి కూడా తెరిసి ఉండదు అప్పుడు ప్రకటన చేసేవాడు ఇలా ప్రకటిస్తాడు ఓ పుణ్యాత్ములారా ముందుకు పదండి మరియు ఓ పాపాత్ములారా ఆగిపోండి మరియు ఆరోజున అల్లాహ్ నరకం నుంచి కొందరైన తన దాసులకు విముక్తి కలిగిస్తాడు (బహుశా నువ్వు కూడా అందులోని వాడవు కావచ్చు ) మరియు రంజాన్ మాసంలో ప్రతిరోజు ఈ విధంగా జరుగుతుంది (తిర్మిజీ -682)

- అల్లాహ్ దాసులారా ! రంజాన్ మాసం యొక్క పదిహేను ప్రత్యే కతలు ఇవి ఒక ముస్లిం తప్పక ఈ విషయాలను తెలుసుకోవాలి మరియు గుర్తుంచుకోవాలి ఉపవాస సమయం లో

దృడమైన నమ్మకాన్ని కలిగి ఉండాలి వచ్చే ఖుత్బా లో మరో పదిహేను ప్రత్యేకతల గురించి తెలుసు కందయం ఇన్ షా అల్లాహ్

- ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై  అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు [ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيْهِ وَسَلِّمُواْ تَسْلِيمًا ]  (నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)
  ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ది తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.
- ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.
  ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి .
  ఓ అల్లాహ్ మాకు రంజాన్ ప్రసాదించు, అందులో మాకు ఉపవాసం ఉండటానికీ మరియు తరావీ చదువుటకు నీ సహాయాన్ని చేకూర్చు మరియు మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు , నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు . ఆమీన్

- سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

రచన

మాజిద్ బిన్ సూలైమాన్ అర్రస్సీ

జుబైల్ పట్టణం, సౌదీ అరేబియ

అనువాదం

షైక్ అబ్దుల్లాహ్ జామయి

+919985414767

Abdshaik69@gmail.Com

موضوع الخطيب: الخصائص الثلاثون لشهر رمضان2/2

الخظيب: فضيلة الشيخ ماجد بن سليمان الرسي حفظه الله

لغة الترجمة : التلغو

المترجم: شيخ عبدالله بن قاسم جامعي

رابط القناة : https://t.me/makkahkhutbalu

# ఖుత్బా అంశము

# రంజాన్ నెలకు గల ముప్పై ప్రత్యేకతలు 2/2

إنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِىَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُ

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسۡلِمُونَ ١٠٢

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُم مِّن نَّفۡسٖ وَٰحِدَةٖ وَخَلَقَ مِنۡهَا زَوۡجَهَا وَبَثَّ مِنۡهُمَا رِجَالٗا كَثِيرٗا وَنِسَآءٗۚ وَٱتَّقُواْ ٱللَّهَ ٱلَّذِي تَسَآءَلُونَ بِهِۦ وَٱلۡأَرۡحَامَۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيۡكُمۡ رَقِيبٗا ١

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَقُولُواْ قَوۡلٗا سَدِيدٗا ٧٠ يُصۡلِحۡ لَكُمۡ أَعۡمَٰلَكُمۡ وَيَغۡفِرۡ لَكُمۡ ذُنُوبَكُمۡۗ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدۡ فَازَ فَوۡزًا عَظِيمًا ٧١

## మొదటి ఖుత్బా :-

**స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :**

- అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారిపద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో

క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాం లో క్రొత్తగా సృష్టించబడిన ప్రతి కార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతి బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

- ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవభీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను. అల్లాహ్ తఆలా మనముందు తరాల వారి కొరకు మరియు మనతర్వాత తరాల వారి కొరకు కూడా ఇదే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

[وَلَقَدْ وَصَّيْنَا ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَـٰبَ مِن قَبْلِكُمْ وَإِيَّاكُمْ أَنِ ٱتَّقُوا۟ ٱللَّهَ ۚ] (వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.)

కనుక అల్లాహ్ తో భయపడండి ఆయనకు విధేయత చూపండి అవిధేయత నుండి దూరంగా ఉండండి మరియు తెలుసుకోండి అల్లాహ్ తాను కోరిందే తాను ఎంచుకుందే సృష్టిస్తాడు ఆయన సర్వ శక్తి మంతుడు మరియు మహాజ్ఞాని అదేవిధంగా ఆయన సృష్టిలో కొన్నిటికి కొన్నిటి పై ప్రాధాన్యతను ప్రసాదించాడు దైవదూతలలో కొందరికి కొందరిపై, దైవ ప్రవక్తలలో కొందరికి కొందరిపై, గ్రంధాలలో కొన్నింటికి కొన్నిపై , ప్రదేశాలలో కొన్నింటికి కొన్నిపై, సమయాలలో కొన్నింటికి కొన్నిటిపై ప్రధాన్యతను ప్రసాదించాడు అదేవిధంగా నెలల్లో కూడా రంజాన్ నెలకు ప్రాధాన్యతను ప్రసాదించాడు ఇలా తన దాసుల కొరకు అనేక రకాల శుభాలు మేళ్ళతో నిండిన అవకాశాలను ప్రసాదించాడు ఇది దైవ దాసులపై అల్లాహ్ యొక్క కారుణ్యం . కనుక వీటిలో సత్కార్యాలపై ఎన్నో రేట్ల పుణ్యఫలం మరియు పాప క్షమాపణ మరియు స్వర్గంలో ఉన్నతమైనటువంటి స్థానాలు పొందే అవకాశం లభిస్తుంది.

అల్లాహ్ దాసులారా! మునుపటి ప్రసంగంలో రమజాన్ మాసం యొక్క ముప్పై ప్రత్యేకతలలో నుండి కొన్నింటిని మీ ముందు ఉంచడం జరిగింది మిగిలిన పదిహేను ఈ నాటి ఈ ప్రసంగం లో మీ ముందు ప్రసంగించడం జరుగుతుంది.

- ఆ ప్రత్యేకతలలో నుండి మరో రెండు ప్రత్యేకతలు ఎమిటంటే రమజాన్ మాసంలో స్వర్గ ద్వారాలు తెరువబడుతాయి మరియు నరకద్వారాలు మూసివేయబడతాయి. హజ్రత్ అబూ హురైరా రజి కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు(రంజాన్ మాసం ప్రారంభంతో స్వర్గద్వారాలు తెరవడం జరుగుతుంది మరియు నరకద్వారాలు మూసివేయడం జరుగుతుంది మరియు షైతాన్ బందించడం జరుగుతుంది.)(బుఖారి-1899, ముస్లిం 1079)

18. మరొక ప్రత్యేకత ఏమిటంటే ఈ రమజాన్ మాసం లో షైతాన్ బందించబడతాడు దీని ఆధారం మునుపటి హదీసులో తెలియచేయడం జరిగినది షైతాన్ ను గోలుసులతో బందించడం జరుగుతుంది దాని వలన మనిషిపై షైతాన్ ప్రేరేపణ ఈ నెలలో తగ్గుతుంది

19. మరొక ప్రత్యేకత ఏమిటంటే ఈ రంజాన్ మాసం ఖురాన్ మాసం ఈ నెల లో ఖురాన్ పరాయనత చాలా ఉత్తమమైన ఆచరణ మన (సలఫ్) పూర్వీకుల మార్గ దర్శకాలలో ఒకటి మరియు ప్రవక్త గారి సున్నత్ కూడ దైవదూత జీబ్రాయిల్ అలైహిస్సలాం ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం వారిచేత ఖురాన్ వినే వారు

20. మరొక ప్రత్యేకత ఏమిటంటే ఉపవాసం ప్రళయదినం రోజున ఉపవాసి పాప క్షమాపణ మరియు అతని స్థానాలు ఉన్నతం చేయడం కొరకు సిఫారసు చేస్తుంది అబ్దుల్లాహ్ బిన్ ఆమ్ర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు.(**రోజా మరియు ఖురాన్ ప్రళయ దినం రోజున దాసుని కొరకు సిఫారసు చేస్తాయి**

**రోజా ఇలా అంటుంది ఓ నా ప్రభువా నేను అతన్ని పగటి పూట ఆకలి దప్పికల నుండి తన మోహ కోరికల నుండి ఆపి ఉంచాను కనుక అతని కొరకు నా సిఫారసును స్వీకరించు, ఖురాన్ అంటుంది ఓ నా ప్రభువ నేను ఆయన్ని రాత్రివేళ నిద్ర నుండి ఆపిఉంచాను అతని కొరకు నా సిఫారసును స్వీకరించు.**)(ముస్నద్ అహ్మద్ 2/174)

21. మరొక ప్రత్యేకత ఏమిటంటే ఉపవాసి నోటి నుండి వచ్చే వాసన అల్లాహ్ దగ్గర కస్తూరి కంటే ఉన్నత మైనది అబూ హురైరా రజి కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు.(**ఉపవాసి నోటి నుండి వచ్చే వాసన అల్లాహ్ దగ్గర కస్తూరి కంటే ఉన్నత మైనది.)(బుఖారి -1904, ముస్లిం -1151 )**

**22.** మరొక ప్రత్యేకత ఏమిటంటే ఉపవాసి రెండు సందర్భాలలో సంతోషిస్తాడు ఒకటి ఇఫ్తార్ సమయం లో రెండు అల్లాహ్ ను కలిసే సందర్భంలో అబూ హురైరా రజి కథనం ప్రకారం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియచేశారు (ఉపవాసి కొరకు రెండు సంతోష సందర్భాలు ఉన్నాయి ఒకటి ఉపవాసం విరమించే సమయంలో రెండు తన ప్రభువును కలిసే సందర్భం లో తన ఉపవాసం పట్ల ఎంతో సంతోషిస్తాడు.) **(బుఖారి -1904, ముస్లిం -1151 )**

**23.** మరొక ప్రత్యేకత ఏమిటంటే రమజాన్ మాసంలో ఖురాన్ అవతరణ జరిగినది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

[شَهۡرُ رَمَضَانَ ٱلَّذِيٓ أُنزِلَ فِيهِ ٱلۡقُرۡءَانُ] (రమజాన్ నెల అందులో దివ్య ఖురాన్ మానవులకు మార్గ దర్శకత్వంగా అవతరిపచేయబడింది)

మరియు లైలతుల్ ఖద్ర్ రాత్రి అవతరింపచేయబడింది అల్లాహ్ ఇలా అంటున్నాడు

[إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةِ ٱلۡقَدۡرِ] (నిశ్చయంగా మేము ఈ ఖురాన్ ను ఘనత గల ఆ రాత్రి అవతరింప చేశాము)

**ఇందులో ఒక గొప్ప రాత్రి ఉంది దానిని షబె ఖద్ర్ అంటారు అందులోనే అల్లాహ్ దివ్య ఖురాన్ ను (లౌహే మహ్ఫూజ్) సురక్షిత ఫలకం నుండి (బైతె ఇజ్జా)భూ మండలానికి సమీపం లో ఉన్న ఆకాశం పై దింపాడు ఆ తరువాత అది ప్రవక్త వారి పై అంచెలు వారీగా అవతరించింది.**

- **ఈ రాత్రిని (ఖద్ర్) ఘనత గల రాత్రి అనడానికి గల కారణం ఈ రాత్రి ఎంతో విలువైనది ఉదా; (ఫలానా వ్యక్తి గొప్పవాడు అని అంటాము) అలానే ఈ రాత్రి కూడా ఎంతో ఘనత గలది ఆ రాత్రి గొప్పతనాన్ని తెలియ చేయడం జరుగుతుంది**

**ఘనత గల రాత్రి అనడానికి గల మరో కారణం** ఏమిటంటే ఈ రాత్రిపూట ఒక ఏడాది కాలానికి సంబంధించిన వ్యవహారాలన్నీ సమీక్షించి, నిర్ణయించబడతాయి. అందువల్ల దీనిని మహత్పూర్వకమైన రేయిగా, నిర్ణయాత్మక రాత్రిగా, ఉత్తర్వులను జారీచేసే రాత్రిగా కూడా వ్యవహరిస్తారు అల్లాహ్ ఇలా అంటున్నాడు

**[فِيهَا يُفۡرَقُ كُلُّ أَمۡرٍ حَكِيمٍ]( దానిలో (ఆ రాత్రిలో), ప్రతి విషయం వివేకంతో విశదీకరించ బడుతుంది) ఇదే సహీహ్ అని ఇబ్నె ఖయ్యిం (రహి) అంటున్నారు.**

- **మరియు అల్లాహ్ ఈ రాత్రిని శుభాలతో కూడుకుంది గా పేర్కొన్నాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు [إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةٖ مُّبَٰرَكَةٍۚ] (నిశ్చయంగా మేము ఈ ఖురాన్ ను శుభ ప్రదమైన రాత్రి అవతరింపచేశాము)**

**24. రమజాన్ మాసం యొక్క మరో ప్రత్యేకత ఏమిటంటే ఎవరతే లైలతుల్ ఖద్ర్ రాత్రి విశ్వాసంతో పుణ్య సంకల్పంతో ఖియామ్ అనగా నమాజ్ లో నిల్చుంటారో వారి గతించిన పాపాలన్నీ క్షమించ బడతాయి అల్లాహ్ తఆలా నమాజ్ నెలకొల్పే వారి కొరకు ఏ పుణ్యాన్ని**

**అయితే నిర్ధారించాడో దాని పై విశ్వాసం తెచ్చి మరియు పుణ్యం ప్రాప్తిస్తుంది అని నమ్మకం కలిగి ఉంటారో వారి గతించిన పాపాలు మన్నించబడతాయి** అబూ హురైరా(రజి) కథనం ప్రకారం ప్రకారం ప్రవక్త  ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు **(ఎవరయితే లైలతుల్ ఖద్ర్ రాత్రి నమాజ్ లో నిలచ్చుంటారో  విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో పాటిస్తారో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి) (బుఖారీ-1901  ముస్లిం -759 )**

**25. మరొక ప్రత్యేకత ఏమిటంటే ఆ లైలతుల్ ఖద్ర్ రాత్రి ఆరాధన చేయడం వెయ్యి నెలల ఆరాధన కంటే గొప్పది అంటే 83 సంవత్సరాల కంటే కూడా ఎక్కువ అల్లాహ్ ఇలా అంటున్నాడు**

**[لَيۡلَةُ ٱلۡقَدۡرِ خَيۡرٌ مِّنۡ أَلۡفِ شَهۡرٍ] (ఘనమైన రాత్రి వెయ్యి నేలేల్ కంటే మేలైనది)**

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు (రమజాన్ మాసం మొదలు కాగానే ఆకాశద్వారాలు తెరువబడతాయి. నరకద్వారాలు మూయబడతాయి. షైతానులను బంధించటం జరుగుతుంది. ఈనెలలో ఒక రేయి ఉంది. అది (ఘనతావిశిష్ఠతల రీత్యా) వెయ్యి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాని (భాగ్యాని)కి నోచుకోనివాడు అన్ని రకాల మేళ్ళనూ కోల్పోయినట్లే.) (నసాయి -2106)

ఇబ్నె సాది (రహి) ఇలా అన్నారు ఇది ఎంతో మనస్సును అబ్బురపరిచేటు వంటి విషయం ఆశ్చర్యానికి లోనూ చేసేది  ఈ ఉమ్మత్ పై ఇది అల్లాహ్ యొక్క కారుణ్యం ఈ రాత్రి చేసే ప్రతి ఆచరణ వెయ్యి నెలల కంటే మేలైనది.

26. మరొక ప్రత్యేకత ఏమిటంటే రమజాన్ మాసం చివరి పది రోజులలో ఎతేకాఫ్ పాటించడం సాంప్రదాయం ఏతేకాఫ్ యొక్క అర్థం ఏమిటంటే అల్లాహ్ విధేయతలో ఆరాధన కొరకు మస్జిద్ లోనే ఉండటం ఆయిషా(రజి) కథనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం

రమజాన్ నెలలోని చివరి దశకంలో ఎతేకాఫ్  పాటిస్తూ ఉండేవారు ఆఖరికి ఆయన మరణాంతరం ఆయన భార్యాలు ఎతేకాఫ్ పాటించారు. **(బుఖారీ-2026  ముస్లిం -1172 )**

ఎతేకాఫ్ పాటించడానికి గల కారణం షబె ఖద్ర్ ను అన్వేషించడం అబూ సయీద్ ఖుద్రి (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియ చేశారు నేను ఈ ఘనతగల రేయిని అన్వేషించ డానికి మొదటిదశకం ఎతేకాఫ్ పాటించాను మళ్ళీ ఆతరువాత రెండవదశకం ఎతేకాఫ్ పాటించాను అప్పుడు నా వద్దకు జీబ్రాయిల్ దూత వచ్చి అది చివరిదశకంలో ఉంది అని తెలియచేశాడు కాబట్టి మీలో ఎవరైనా ఎతేకాఫ్ పాటించదలిస్తే పాటించవచ్చు.

- అల్లాహ్ తో దుఆ ఏమనగా మనందరికీ ఆయన కోరుకున్న విధంగా రమజాన్ ఉపవాసాలు పాటించే బాగ్యాన్ని ప్రసాదించుగాక ఆయన ఆరాధనలో ఆయన కృతజ్ఞత చూపడంలో మనకు సహాయాన్ని చేకూర్చుగాక.!
- అల్లాహ్ ఖురాన్ యొక్క శుభాలను మనజీవితాలలో వర్షింప చేయుగాక ,ఆయన వివేకం తో కూడిన సూచనల ద్వారా హితబోధ పొందే భాగ్యం ప్రసాదించుగాక ,అల్లాహ్ మానందరిని క్షమించుగాక,మీరు కూడా అల్లాహ్ ను క్షమాపణ వేడుకోండి నిశ్చయంగా ఆయన (తౌబా) పశ్చాత్తాపం  చెందే వారిని తప్పక  మన్నిస్తాడు.

## రెండవ ఖుత్బా

**స్తోత్రం మరియు దరూద్ తరువాత**

27. ఓ అల్లాహ్ దాసులారా అల్లాహ్ తో భయపడండి మరియు తెలుసుకోండి రమజాన్ మాస ప్రత్యేకతలలో మరోకటి అల్లాహ్ ఈ నెల చివరిలో (జకాతుల్ ఫిత్ర్) ఫిత్రా దానం  చెల్లించడాన్ని విధి చేశాడు ఫిత్రా దానం వలన ఉపవాస స్థితిలో జరిగిన పాపాల ప్రక్షాళన జరుగుతుంది.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాసిని అతని వల్ల జరిగిన వ్యర్థమైన అశ్లీలమైన మాటల వల్ల జరిగే పాప ప్రక్షాళన చేయటం కోసం, నిరుపేదల భోజన ఏర్పాటు కోసం ఫిత్రా దానాన్ని విధిగా చేశారు.(అబూ దావూద్ - 1609)

28. తెలుసుకోండి రమజాన్ మాస ప్రత్యేకతలలో మరోకటి అల్లాహ్ ఈ ఉపవాసాల తరువాత పండుగ పెట్టాడు అల్లాహ్ విశ్వాసుల కొరకు రెండు పండుగలను ప్రసాదించాడు ఒకటి రమజాన్ ఉపవాసాల పండుగ రెండు హజ్జ్ బైతుల్లాహ్ బక్రీద్ పండుగ ఈ రమజాన్ పండుగ ఉపవాసాలు ముగిసిన తరువాత జరుపుకుంటారు ఈ ఉపవాసాల ద్వారా ఎందరో ముస్లింలు నరకం నుండి విముక్తి పొందుతారు ఆ నాడు ఫిత్రా దానం చెల్లించి అల్లాహ్ కు కృతజ్ఞత తెలుపుతూ పండుగ నమాజ్ ఆచరిస్తారు ఆ రోజున జుమా కంటే అధిక సంఖ్య లో ప్రజలు సమావేశమవుతారు అందులో వారి కీర్తి ప్రతిష్టలు కనబడుతాయి ఆ సందర్భంలో పిల్లలు పెద్దలు మహిళలు బహిష్టు మహిళలు సైతం అందరూ హాజరవుతారు అది చూసిన వారికి ఒక కనుల పండుగలా ఉంటుంది విశ్వాసులు ఎంతో సంతోషిస్తారు ఇది అంతా అల్లాహ్ యొక్క గొప్ప తనమే

అదే విధంగా అల్లాహ్ విశ్వాసుల కొరకు ఈదుల్ అజ్హా ను కూడా ప్రసాదించాడు హజ్జ్ సందర్భం లో అరఫాత్ లో ప్రార్థన గొప్పది అది నరకం నుండి విముక్తి లభింపబడే రోజు సంవత్సరం లో అతి ఎక్కువగా పాపాత్ములకు నరకం నుండి మోక్షం లభించబడే గొప్ప రోజు అందుకే ఇది కూడా గొప్ప పండుగ.

29. రమజాన్ మాస ప్రత్యేకతలలో మరోకటి రమజాన్ మాస ముగింపులో అల్లాహ్ యొక్క గొప్పతనాన్ని కొనియాడటం తక్బీర్ పలకడం ఇది చివరి ఉపవాసం సూర్యాస్తమయం నుండి పండుగ రోజు పూర్తయ్యే వరకు చేయాలి అల్లాహ్ ఇలా అంటున్నాడు.

[وَلِتُكۡمِلُواْ ٱلۡعِدَّةَ وَلِتُكَبِّرُواْ ٱللَّهَ عَلَىٰ مَا هَدَىٰكُمۡ وَلَعَلَّكُمۡ تَشۡكُرُونَ] (ఇది మీరు ఉపవాస దినాల సంఖ్యను పూర్తి చేయగలగ టానికి మరియు మీకు సన్మార్గం చూపినందుకు, మీరు అల్లాహ్ మహనీయతను (ఘనతను) కొనియాడటానికి మరియు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి!)

కనుక ఎవరైతే ఈ ముప్పై రోజుల ఉపవాసాలను పరిపూర్ణం గావిస్తారో వారు తప్పక అల్లాహ్ యొక్క గొప్పదనాన్ని కొనియాడాలి మరియు ఉపవాసాలు పూర్తి చేయడానికి ఎంతో శక్తిని,సౌలభ్యాలను ప్రసాదించినందుకుగాను అల్లాహ్ కు కృతజ్ఞత తెలపాలి మరియు ఈ విధంగా స్తోత్రం తెలియజేయాలి (అల్లాహుఅక్బర్ అల్లాహుఅక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్దు)

ఈ విధంగా స్త్రీలు పురుషులు తక్బీర్ పలకాలి స్త్రీలు నోటిలోనే మరియు పురుషులు బహిరంగ గట్టిగా తక్బీర్ పలకాలి. హజ్రత్ ఉమ్మె అతియ్యా (రజి) కథనం: రెండు పండుగల్లోనూ బహిష్టు స్త్రీలను, పరదా పాటించే మహిళల్ని ఈద్గాహ్ కు తీసుకెళ్ళాలనీ, మాకు అజ్ఞాపించబడింది అయితే వారు పురుషుల వెనుక ఉండేవారు వారి తక్బీర్ తో పాటు తక్బీర్ పలికేవారు వారి దుఆ లలో పాల్గొనేవారు . **(బుఖారీ-971 ముస్లిం - 890 )**

30. మరొక పత్యేకత షవ్వాల్ నెల ఉపవాసాలు పాటించడం రమజాన్ ఉపవాసాలతో పాటు షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసం పాటిస్తే పూర్తి సంవత్సరం 360 రోజులు ఉపవాసం ఉన్నంత పుణ్యం లభిస్తుంది హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : "ఎవరయితే (ప్రతి సంవత్సరం) రమదాన్ ఉపవాసాలతో పాటు షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసాలుంటారో వారికి జీవితాంతం ఉపవాసమున్నంత పుణ్యం లభిస్తుంది."(ముస్లిం -1164)

అల్లాహ్ దాసులరా ఇవి రమజాన్ మసానికి సంభందించిన ముప్పై ప్రత్యేకతలు వీటి గురించి ప్రతి ముస్లిం తప్పక తెలుసు కోవాలి మరియు ఉపవాస స్థితి లో పూర్తి విశ్వాసం పుణ్య సంకల్పం కొరకు ఇవి ఎంతో తోడ్పడతాయి .

- ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు [ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيۡهِ وَسَلِّمُواْ تَسۡلِيمًا ] (నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)

  ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

- ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.

  ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి .

  ఓ అల్లాహ్ మాకు రంజాన్ ప్రసాదించు, అందులో మాకు ఉపవాసం ఉండటానికీ మరియు తరావీ చదువుటకు నీ సహాయాన్ని చేకూర్చు మరియు మాకు ఈ ప్రపంచంలో పుణ్యాన్ని పరలోకం లో సాఫల్యాన్ని ప్రసాదించు , నరక శిక్షల నుండి మమ్ములను కాపాడు . ఆమీన్

- سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

రచన

మాజిద్ బిన్ సూలైమాన్ అర్రస్సీ

జుబైల్ పట్టణం, సౌదీ ఆరేబియ

అనువాదం

షైక్ అబ్దుల్లాహ్ జామయి

+919985414767

Abdshaik69@gmail.Com